తెలుగు దినపత్రిక
సూర్య
www.suryaa.com
మంగళవారం19 మార్చి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినప్పటి నుంచి నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ని అన్నీ ప్రాంతాలలో వలస వచ్చే వారి పై ప్రధాన పార్టీ లు అయినా వైస్సార్సీపీ, తెలుగుదేశం లు దృష్టి సారిస్తున్నాయి. వలస నేతలు వలన వారి ఓట్లు తమ విజయం కు ఉపయోగపడుతాయి అని పార్టీ లు భావిస్తున్నాయి. మండల స్థాయి నేతలకు ఒక ధర, నియోజకవర్గం స్థాయి నేతలకు మరొక రేటు, జిల్లా స్థాయి నేతలకు భారీ మొత్తం లో ఆఫర్ లు ఇస్తామంటూ రెండు పార్టీ లు వారి వెనుక పరుగులు తీస్తున్నారు. ధీంతో పార్లమెంట్ పరిధిలో ని పార్టీ లు ద్వితీయ శ్రేణి నాయకులకు డిమాండ్ పెరుగుతుంది.

# వలసలపై పార్టీల ఆశలు...

- వలసల నేతలకు డిమాండ్
- భారీ మొత్తాలు ఆఫర్
- అన్నీ అవకాశాలు ఉపయోగం

**నెల్లూరు, ప్రతినిధి (మేజర్ న్యూస్ ) మూరంరెడ్డి. సుబ్బారెడ్డి :** నెల్లూరు సిటీ.. నెల్లూరు శాసన సభ స్థానం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పొంగూరు నారాయణ ను ప్రకటించినప్పటి నుంచి ఆ పార్టీ లోకి వలసలు జోరుగా ప్రారంభమైనాయి. పార్లమెంట్ అభ్యర్థి గా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో వలసలు జోరు మరీ ఎక్కువ అయింది. ఇరువురు నేతలు వైస్సార్సీపీ కి చెందిన వారిని తన వైపు కు తిప్పుకొనే ప్రయత్నాలు ముమ్మరంగా చూస్తున్నారు. నెల్లూరు శాసన సభ స్థానం వైస్సార్సీపీ అభ్యర్థి గా ఉన్న ఎం. డి. ఖలీల్ అహ్మద్ కు మైనారిటీ లలో గుర్తింపు ఉన్న వలసలు పెద్దగా రావడం లేదు. తమ నేత అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్నడం తో ఖలీల్ అహ్మద్ తమ వారిని జారిపోకుండా చూసుకోవడం పెద్ద తలనొప్పిగా మారిపోయింది. పార్లమెంట్ అభ్యర్థిగా విజయసాయి రెడ్డి రావడం తో ఇప్పుడు వలసలు పై ద్రుష్టి పెడుతున్నట్లు తెలిసింది.

**నెల్లూరు రూరల్....** నెల్లూరు రూరల్ శాసన సభకు తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ లో ఉన్న కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వలస నేతలను పార్టీ లోకి చేర్చుకోవడం లో జిల్లా లోనే ముందు ఉన్నారు. ఇప్పటికీ రూరల్ నియోజకవర్గం మొత్తం తిరుగుతూ వెళ్లిన ప్రతి చోట వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ లోకి వచ్చే వారిని ఆహ్వానిస్తూ కండువాలు కప్పుతున్నారు. పదుల సంఖ్యలో నేతలను, వందల సంఖ్యలో కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ వైపు వచ్చేలా శ్రీధర్ రెడ్డి చూసుకోవడం లో విజయం సాధించారు. నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్ లో కొంత వర్గం ఉన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఆయన తనయుడు రాకతో శ్రీధర్ రెడ్డి కి, పొంగూరు నారాయణ కు ఉపయోగపడే అంశం. వైస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి మాత్రం వలసలను ప్రోత్సహిస్తున్న నియోజకవర్గంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు పైనే ఎక్కువ ద్రుష్టి సారిస్తున్నారు. నియోజకవర్గం లో స్వల్పంగా చేరికలు ఉన్నాయే తప్ప ప్రత్యర్థి స్థాయి లో మాత్రం లేవని చెబుతున్నారు. విజయసాయి రెడ్డి మద్దత్తు బలం గా ఉన్న ప్రభాకర్ రెడ్డి త్వరలో వలసలు పై ద్రుష్టి సారిస్తారని తెలుస్తుంది.

**కోవూరులో...** కోవూరు అసెంబ్లీ స్థానం లో ఎన్నికల షెడ్యూల్ విడుదల కు ముందు నుంచే వలసల చేరికలు ప్రారంభం అయినాయి. మొదట కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొలంరెడ్డి దినేష్ రెడ్డి

మిగతా 2లో



## ఏపీ ప్రభుత్వ పని తీరును ప్రశంసించిన మోదీ

- విఫలమైన ప్రతిపక్ష కూటమి ప్రజాగళం సభ
- ఎంపీ విజయసాయి రెడ్డి



2

## ఎన్నికల కోడ్ వచ్చినా ఆగని అక్రమ మైనింగ్ దోపిడీ!

- మొగళ్లూరు ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ మైనింగ్
- రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని మీడియాకు చూపించిన మాజీ మంత్రి సోమిరెడ్డి
- మాజీ మంత్రి సోమిరెడ్డి



**పొదలకూరు మేజర్ న్యూస్..**ఎన్నికల కోడ్ అమలులో వున్నా కాకాణి దోపిణి ఆగడం లేదని మాజీ మంత్రి సోమిరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం మండలంలోని మొగళ్లూరులో అక్రమ మైనింగ్ జరుగుతున్న స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ మైనింగ్

మిగతా 2లో

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

- పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, దినేష్‌రెడ్డితో వేమిరెడ్డి దంపతుల భేటీ
- సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని వెల్లడి.
- ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దు. అందరికీ అందుబాటులో ఉంటామని వ్యాఖ్య.



2

# వలసలపై పార్టీల ఆశలు...

ప్రచారంలో ఉన్నప్పటినుంచే వలసలు ప్రారంభం అయినాయి. వైస్సార్సీపీ కి చెందిన జొన్నవాడ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు తిరువాయిపాటి నంద గోపాల్ తన పదవికి రాజీనామ చేసి పోలంరెడ్డి దినేష్ రెడ్డి వద్ద తెలుగుదేశం కండువా కప్పుకొని తన అనుచరులతో దేశం పార్టీ తీర్థము పుచ్చుకొన్నారు. కాపు సంఘం నేత నున్నా శ్రీనివాసులు సైతం తెలుగుదేశం పార్టీ లో చేరిపోయారు. ప్రస్తుత శాసన సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలకు నిరసనగా వైస్సార్సీపీ నేత సూరా శ్రీనివాసులు రెడ్డి సైతం తెలుగుదేశం పార్టీ తీర్ధము పుచుకొన్నారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాకతో వైస్సార్సీపీ నేత వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ భర్త యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు సైతం దేశం తీర్ధం పుచ్చుకొన్నారు. తరువాయిపాటి నందగోపాల్, నున్నా శ్రీనివాసులు, సూరా శ్రీనివాసులు రెడ్డి, యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు లది బుచ్చిరెడ్డిపాలెం మండలం కావడం విశేషం. ధీంతో నియోజకవర్గం లోనే అత్యధిక ఓట్లు ఉన్నా బుచ్చిరెడ్డి పాలెం మండలం లో వైస్సార్సీపీ పార్టీ కి చెందిన సగం నేతలు దేశం పార్టీ లోనికి వచ్చినట్లు అవుతుంది. మాగుంట శ్రీనివాసులు రెడ్డి బంధువు ఏటూరు శివరామకృష్ణారెడ్డి సైతం దేశం తీర్ధము పుచ్చుకొన్నట్లు సమాచారం. నియోజకవర్గం లోని విడవలూరు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేట మండలాలలో కూడా వైస్సార్సీపీ నుంచి దేశం తీర్ధము పుచ్చుకొనేందుకు మరికొందరు నేతలు సిద్ధం గా ఉన్నట్లు తెలుస్తుంది. టికెట్ ఆశించి బంగపడ్డ పోలంరెడ్డి దినేష్ రెడ్డి ఆయన తండ్రి శ్రీనివాసులు రెడ్డి లపై ఆశపడ్డ వైస్సార్సీపీ కి ఆశా భంగం అయింది. వీరు ఇరువురు ప్రస్తుతం తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజయం కు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కు హామీ ఇచ్చారు. వైస్సార్సీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాత్రం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో నియోజకవర్గం లో విస్తృతము గా పర్యటిస్తూ మరి కొందరు వలస వెళ్లకుండా జాగ్రత్త లు తీసుకొంటున్నారు.

**ఆత్మకూరులో...** ఆత్మకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఆనం రామనారాయణ రెడ్డి పేరు ఖరారు కావడం తో నియోజకవర్గం లో వలసల వరద పారుతుంది. నియోజకవర్గం లోని సంఘం మండలం లో ని వెంగారెడ్డిపాళెం సర్పంచి ఆనం ప్రసాద్ రెడ్డి, మెట్టుకూరు వాసుదేవ రెడ్డి లతో పాటు పదుల సంఖ్య లో నేతలు, కార్యకర్తలు వైస్సార్సీపీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరారు. మిగిలిన వారు కూడా సరైన వేదిక లో వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్ధము పుచ్చుకొనేందుకు సిద్ధం గా ఉన్నారని సమాచారం. నియోజకవర్గం లో ఆత్మకూరు, ఏ. ఎస్. పేట, చేజర్ల, అనంతసాగరం, మర్రిపాడు మండలాల నుంచి పదుల సంఖ్యలో నేతలు, ప్రజాప్రతినిధులు దేశం పార్టీ తీర్థము పుచ్చుకోబోతున్నారు. చేరికల సంఖ్య పెద్దదిగా ఉండడం తో ఆత్మకూరు లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి అందరిని ఒకేసారి పార్టీ లో చేర్చుకొనేందుకు ఆనం రామనారాయణ రెడ్డి పావులు కదు పుతున్నారు. ప్రస్తుత శాసన సభ్యులు వైస్సార్సీపీ నియోజకవర్గఅభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి ఈ వలసలను నిలునరించడం లో విఫలమైతున్నారు. తన అన్న దివంగత నేత మేకపాటి గౌతమ్ రెడ్డి లోని చరిష్మా విక్రమ్ రెడ్డి లో లేకపోవడం తో పాటు ఆయన లాగా కలుపుకొని పోయే తత్వం కూడా విక్రమ్ రెడ్డి లో లేదని వైస్సార్సీపీ నేతలు, కార్యకర్తలు పార్టీ ని వీడుతున్నారు. విక్రమ్ రెడ్డి మాత్రం వీటిపై ద్రుష్టి పెట్టకుండా శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలతో నెట్టుకొని వస్తున్నారు. నియోజకవర్గం మొత్తం తెలుగుదేశం లోకి వలసలు తప్ప వైస్సార్సీపీ లోకి వలసలు లేకపోవడం విశేషం.

**ఉదయగిరిలో....** ఉదయగిరి నియోజకవర్గం లో సైతం వైస్సార్సీపీ నుంచి వలసలు జోరుగా ఉన్నాయి. ఇక్కడ తెలుగుదేశం అభ్యర్థి గా కాకర్ల సురేష్ ను ప్రకటించారు. శాసన సభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ని వైస్సార్సీపీ సస్పెండ్ చేయడం తో ఆయన తెలుగుదేశం పార్టీ లో చేరారు. తనకు టికెట్ ఆశించకుండా పార్టీ నిర్ణయించిన మేరకు కాకర్ల సురేష్ విజయం కోసం తనతో వైస్సార్సీపీ లో ఉన్న ప్రజాప్రతినిధులను, నేతలను తెలుగుదేశం పార్టీ వైపు తీసుకొని రావడం లో చంద్రశేఖర్ రెడ్డి విజయం సాధించారు. దేశం టికెట్ ఆశించిన మాజీ శాసన సభ్యులు బొల్లినేని రామారావు సైతం కాకర్ల సురేష్ విజయం కోసం పనిచేస్తున్నారు. ధీంతో పాటు నియోజకవర్గం లో ఉన్న జలదంకి, కలిగిరి, కొండాపురం లలో వర్గాలు ఉన్న వంటేరు వేణుగోపాల్ రెడ్డి వైస్సార్సీపీ కి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లో చేరడం ఆ పార్టీ బలం ను పెంచింది. వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఎంత ప్రయత్నం చేసిన దేశం నుంచి వలసలు రాకపోగా తన పార్టీ నుంచి రోజు ఎవరో ఒకరు వెళ్ళుతుండడం తో ఆయనను నిరాశకు గురించేస్తుంది. పార్లమెంట్ అభ్యర్థి గా విజయసాయి రెడ్డి వచ్చిన ఆయన పాచికలు పారడంలేదని తెలుస్తుంది. ఉదయగిరి నియోజకవర్గంలోవలసలభయంతోవైస్సార్సీపీ కొట్టుమిట్టాడుతుంది.

**కావలిలో.....** కావాలి నియోజకవర్గం లో సైతం వలసల రాజకీయాలు జోరుగా సాగుతుంది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణా రెడ్డి పోటీలో ఉన్నారు. కావలి నియోజకవర్గం బలమైన వర్గాలు ఉన్న వంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట శ్రీనివాసులు రెడ్డి లు వైస్సార్సీపీ ని వీడి దేశం పార్టీ లోకి రావడం ఆ పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణా రెడ్డి పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లకు కొండంత బలం ఇచ్చినట్లు అయింది. ఈ రెండు వర్గాల నుంచి భారీ సంఖ్య లో ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ లో చేరనున్నారు. నియోజకవర్గం పరిధిలో లోని బోగోలు, దగదర్తి, అల్లూరు, మండలాల్లో నెల్లూరు పార్లమెంట్ తెలుగుదేశం అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విస్రుతంగా తిరుగుతూ పలువురు వైస్సార్సీపీ నేతలను కలిసి దేశం పార్టీ లోకి రావాలని ఆహ్వానిస్తున్నారు. రాబోయే రోజుల్లో భారీ సంఖ్యలో వలసల వరద వస్తుందని భావిస్తున్నారు. కావలి నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి తన వైపు నుంచి వలసలను ఆపేందుకోసం విశ్వాప్రయత్నం చేస్తున్నట్లు తెలిసింది.

**సర్వేపల్లిలో...** సర్వేపల్లి లో రెండు పార్టీ లు వలసలను ప్రోత్సహిస్తుండడంతో ప్రతి రోజు తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీ లలోకి వలసలు వస్తున్నారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా ఇప్పటివరకు పేరు ప్రకటించక పోయిన సోమిరెడ్డి చంద్రమోహనరెడ్డి నియోజకవర్గం లో విస్రుతంగా పర్యటిస్తూ మంత్రి వైస్సార్సీపీ అభ్యర్థి కాకాణి గోవర్ధన్ రెడ్డి పై విమర్శలు వర్షం కురుపిస్తున్నారు. ఈ నియోజకవర్గం లో పెద్ద నేతలు గుంబణంగా ఉన్న ప్రతి సభలో ఎందరో కొందరు కార్యకర్తలు తమ పార్టీ లలో చేరుతున్నట్లు రెండు పార్టీల నేతలు కండువాలు కప్పుతూ ఫొటోలకు ఫోజులు ఇస్తున్నారు. ఎన్నికల సమయానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లు తమ పార్టీ లో కి వైస్సార్సీపీ నుంచి నేతలు భారీగా వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం. వీరి ప్రయత్నాలు పలించకుండా తామే టి. డి. పి నేతలను వైస్సార్సీపీ లోకి తీసుకొస్తామని కాకాణి గోవర్ధన్ రెడ్డి, విజయసాయి రెడ్డి లు చెబుతున్నట్లు సమాచారం.

**భారీగా ఆఫర్లు...** ప్రధాన పార్టీ లు అయినా తెలుగుదేశం, వైస్సార్సీపీ పార్టీల అభ్యర్థులు తమ తమ పార్టీ లలోకి వలసలు వచ్చే వారికి భారీగా ఆఫర్ లు ఇస్తున్నట్లు సమాచారం. మండలం స్థాయి లో పార్టీ లో చేరేవారికి డబ్బుఆశలు చూపుతున్నట్లు సమాచారము. ప్రజా ప్రతినిధులకు, జిల్లా స్థాయి నేతలకు లక్షల్లో ముట్ట చేస్తున్నట్లు, పార్టీ అధికారం లోకి వస్తే పదవులు ఇస్తామని ఆశలు పెడుతున్నట్లు సమాచారం. రెండు పార్టీ లలో ని కొందరు నేతలు ఆలస్యం చేసే కొద్దీ రేటు పెరుగుతుందని భావించి ఎటు చెప్పకుండా గోడ మీద పిల్లుల్లా ఉండడం అభ్యర్థులకు తలనొప్పి గా మారిపోయింది.

## ఏపీ ప్రభుత్వ పని తీరును ప్రశంసించిన మోదీ

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతిపక్ష కూటమి (తేదేపా, జనసేన, బీజేపీ) ఆదివారం చిలకలూరిపేటలో ప్రజాగళం పేరుతో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పనితీరును ప్రశంసించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని రాజ్యసభ సభ్యులు, వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలు వెల్లడించారు. రాష్ట్రంలో గృహనిర్మానం, మంచీనీటి సరఫరా, ఆరోగ్యానికి సంబంధించిన విభిన్న పథకాలు ప్రభుత్వం యంత్రాంగం సమర్ధవంతంగా అమలు చేస్తోందని ప్రధాని కొనియాడడం వైఎస్సార్సీపీ ప్రభుత్వం ట్రాక్ రికార్డు కు అద్దం పడుతోందని అన్నారు. ప్రతిపక్ష కూటమి నిర్వహించిన ప్రజాగళం సభ పూర్తిగా విఫలమయ్యిందని, ప్రజల అంచనాలను ఏమాత్రం అందుకోలేక పోయిందని విజయసాయి రెడ్డి అన్నారు. హసభలో కొత్త వాగ్దానాల ఊసేలేదని, పాత వాగ్ధానాలకు సంబంధించి ఎటువంటి తీర్మాణం లేదని అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హఅభివృద్ధికి సంబంధించి ఎటువంటి విజన్ ప్రస్తావనే లేదని అన్నారు. మొత్తంగా ప్రజాసమస్యలు అర్థం చేసుకోవడంలో పూర్తి వైఫల్యం చెందారని అన్నారు. ఇది కేవలం వారి కూటమికి సంబంధించి ప్రతికూల ప్రచారం గానే మిగిలిందని అన్నారు.

## ఎన్నికల కోడ్ వచ్చినా ఆగని అక్రమ మైనింగ్ దోపిడీ!

జరుగుతున్న ప్రదేశం రెవెన్యూ రికార్డుల ప్రకారం అటవీ శాఖ భూమిగా ఉందని.. వైసీపీ వారేమో రెవెన్యూ భూమి అని చెబుతున్నారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని ఫిబ్రవరి 12 తేదిన మా నాయకులు స్పందనలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారన్నారు. ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా కలెక్టర్ తీసుకున్న చర్యలు తీసుకోలేదన్నారు. బ్లాస్టింగ్ తో లోతైన గుంతలు చేయడంతో పాటు కనిపించకుండా మట్టికట్టలు వేసి అక్రమాలకు పాల్పడుతుంటే అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. ఈ రోజుకీ కూడా అక్రమ మైనింగ్ యథావిధిగా సాగుతోందన్నారు. జీపీఎస్ ఆధారిత ఫొటోలతో సహా కలెక్టర్ కు పంపించినా.. కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఇప్పుడు మైనింగ్ అధికారులను పంపామంటున్నారు. రెవెన్యూ శాఖ ఏం చేస్తోందని ప్రశ్నించారు? ఒక సామాన్యుడు ఇంటి అవసరాలకు ట్రక్కుతో మట్టి తీసుకెళుతుంటే నాన్ బెయిలబుల్ కేసు పెట్టి వెంటాడుతున్న సర్కిల్ ఇన్ స్పెక్టరుకు ఈ దోపీడీ కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇప్పటికే వరదాపురంలో వందల కోట్ల దోపిడీ జరిగిందన్నారు. ఇప్పుడు మొగళ్లూరులో అంతకు మించి అక్రమ మైనింగ్ జరుగుతున్నట్టు కనిపిస్తోందన్నారు. మరుపూరు లోనూ అదే పరిస్థితి వుందన్నారు.వరదాపురంలో రూ.500 కోట్లు, మొగళ్లూరులో మరో మరో రూ.500 కోట్ల విలువైన క్వార్ట్జ్ ను మైనింగ్ మాఫియా ఎత్తేస్తుంటే అధికారులకు పట్టదా అని ప్రశ్నించారు. అధికారులంతా ఎవరిని చూసి భయపడి మౌనం వహిస్తున్నారన్నారు.ఇప్పుడు ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికారులను పంపి కలెక్టర్ యాక్షన్ చేస్తున్నారు మొగళ్లూరులో జరుగుతున్న అక్రమ మైనింగ్ దందాను మొత్తం ఆధారలతో సహా ఎన్నికల కమీషనర్ దృష్టికి తీసుకెళతామన్నారు. మొత్తానికి కాకాణి గోవర్ధన్ రెడ్డికి రాజకీయంగా పోయే కాలం దగ్గరపడిందన్నారు. ఇక భగవంతుడు కూడా ఆయన్ని కాపాడలేడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాం - వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



**కోవూరు ,మేజర్‌న్యూస్:** కోవూరు నియోజకకవర్గంలో ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని కోవూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి స్పష్టం చేశారు. నియోజకకవర్గంలో మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, దినేష్ రెడ్డితో సమన్వయం చేసుకుని ముందుకు సాగుతామని చెప్పారు. సోమవారం నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు.. మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి కుటుంబాన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని రామమూర్తి నగర్ లో ఉన్న పోలంరెడ్డి ఇంటికి చేరుకున్న విపిఆర్ దంపతులను పోలంరెడ్డి దంపతులు, దినేష్ రెడ్డి దంపతులు.. శాలువాతో సత్కరించారు. అనంతరం వారితో వేమిరెడ్డి దంపతులు భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిగారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో శ్రీనివాసులురెడ్డి, దినేష్ రెడ్డి సహకారంతో ముందుకు సాగాలని నిర్ణయించామన్నారు. ప్రతి కార్యకర్తకు పోలంరెడ్డి కుటుంబం నుంచి ఎలాంటి సహకారం ఉంటుందో.. మా తరఫున కూడా అలాంటి ఆదరణే ఉంటుందన్నారు. ఎవరికీ ఎలాంటి అపోహలు వద్దని, నిత్యం మీకు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. ప్రజాసేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చామని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తకు ఒక ఫోన్ కాల్ దూరంలోనే ఉంటామన్నారు. ఈ ఎన్నికల్లో ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, కోవూరు ఎమ్మెల్యే గా నన్ను గెలిపిస్తే.. కోవూరును, జిల్లాను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు.అనంతరం దినేష్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నిర్ణయం మేరకు ప్రశాంతి రెడ్డి కి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. పార్టీకి చేసిన సేవలను తప్పకుండా గుర్తిస్తామని చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారన్నారు. కాబట్టి ఈ ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా ప్రశాంతి రెడ్డి గెలుపునకు శ్రమిస్తామని వివరించారు. ప్రతి ఒక్క కార్యకర్త ప్రశాంతి రెడ్డి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఇల్లు తిరిగి తెలుగుదేశం పార్టీ గెలుపు ఎంత ఆవశ్యకమో వివరిస్తామని అన్నారు. ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీసీపల్లిలో పొగాకు ధరలు

మర్రిపాడు మేజర్ న్యూస్: జిల్లాలోని మర్రిపాడు మండలం డిసిపల్లి పొగాకు వేలం కేంద్రానికి సోమవారం రైతులు 644 పొగాకు బేళ్లను తీసుకురాగా వాటిలో 634 బేళ్ళను వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వాటిలో వివిధ కారణాలవల్ల 10 పొగాకు బేళ్లు వినతిరిగినట్లు వేలం నిర్వహణ అధికారి రాజశేఖర్ తెలిపారు. వేలంలో 16 కంపెనీల వ్యాపారస్తులు పాల్గొని కొనుగోలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ కంపెనీల వ్యాపారస్తులు 1,80,93,160 రూపాయలు వెచ్చించి 78,751 కేజీల పొగాకును కొనుగోలు చేశారు. కిలో గరిష్ఠ పొగాకు ధర 230 రూపాయలు పలకగా కనిష్ఠ ధర 227 పలికి సరాసరి మొత్తం మీద 229.75 రూపాయలుగా నమోదయింది.

## టిడిపిలో చేరిన కండ్రిక సర్పంచ్



మర్రిపాడు మేజర్ న్యూస్:నెల్లూరులోని ఆనం నివాసంలో పొంగూరు కండ్రిక గ్రామం నుండి గ్రామ సర్పంచ్ గుర్రం మాధవి, భర్త.తిరుపాలు తో పాటు మాదాల కృష్ణయ్య, పొలిమేర మస్తాన్ రెడ్డి, మూలి రమణారెడ్డి,ఉండ్యాల శ్రీనివాసులురెడ్డి, మేకపాటి వెంకటేశ్వర్లు, తిరుమల శెట్టి తిరుపతిరావు, నాగినేని పవన్ కుమార్ మరియు వీరితోపాటు మరో 45 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగినది. వీరందరికీ మాజీ మంత్రి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## డిసిపల్లి బ్యాంకు లో పని చేయని సర్వర్లు

### ఇబ్బందులు పడ్డ ఖాతాదారులు



మర్రిపాడు మేజర్ న్యూస్:మర్రిపాడు మండలం డీసీపల్లి కెనరా బ్యాంక్ లో సోమవారం ఉదయం నుండి సర్వర్లు పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఖాతాదారులు దూర ప్రాంతాల నుంచి వచ్చిన ఖాతాదారులు ఉదయాన్నే లావాదేవీలు ముగించుకుని వెళ్ళవచ్చని ఆశగా వచ్చిన వారికి నిరాశ మిగులుతుంది. అందులో వేసవికాలం బయటికి వెళ్లాలంటే భానుడి ప్రతాపం తో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. అలాంటి తరుణంలో సర్వర్లు పనిచేయకపోవడంతో ఖాతాదారులు కుర్చీలకు అతుక్కొని పడిగాపుల కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. బ్యాంక్ అధికారులు పర్యవేక్షణ లోపం ప్రధానకారణం అని ఖాతాదారులు ఆరోపించారు. బ్యాంకులో తిరిగి ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

# ఉమ్మడి కూటమికి అండగా నిలవండి.

**- మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**- 16వ డివిజన్‌లో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ.**

నెల్లూరు మేజర్ న్యూస్:రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటేసి,ఉమ్మడి కూటమికి అండగా నిలవాలని మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ పొంగూరు నారాయణ అభ్యర్థించారు. బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన నెల్లూరు నగరం 16వ డివిజన్‌లో పర్యటించారు. ముందుగా నారాయణను డివిజన్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధతో కలిసి డోర్ టూ డోర్ క్యాంపయింగ్ నిర్వహించారు.



రానున్న ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమికి అండగా నిలవాలని కోరారు. ఉమ్మడి కూటమితోనే దేశ, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి**

జలదంకి, మేజర్ న్యూస్:-ఒక్క అవకాశం ఇవ్వండి ఉదయగిరి నియోజకవర్గం ని అభివృద్ధి చేసి చూపిస్తానని నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి కోరారు. సోమవారం కృష్ణాపాడు, సోమవరప్పాడు, బోయలపాడు గ్రామాల్లో విజయ సంకల్పయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణాపాడులో వైసీపీ నాయకులు సర్పంచ్ డాక గోపాల్ రెడ్డి, వాసిపల్లి పద్మనాభరెడ్డి , సోమవరప్పాడు లో మాజీ సర్పంచ్ చేవూరు శ్రీనివాసులు రెడ్డి మేకపాటి కి ఘనస్వాగతం పలికారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కొనియాడారు. పల్లె సీమలే దేశానికి పట్టుగొమ్మలని భావించిన గాంధీజీ ఆశయ సాధనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయాలకు సొంత భవనాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. నిత్యం ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు అండగా



నిలవాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో రెండో సారి ముఖ్యమంత్రిగా జగనన్నను, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా విజయసాయిరెడ్డి అన్నను, ఉదయగిరి ఎమ్మెల్యేగా నన్ను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ పొలవల్లి మాలకొండారెడ్డి, ఇస్మా మదన్ మోహన్ రెడ్డి,గుర్రం జగ్గయ్య నాయుడు, రావి ప్రసాద్నాయుడు, తమ్మినేని సతీష్ నాయుడు, బి.వి. కృష్ణారెడ్డి, సురే వెంకట శేషారెడ్డి, దేవరపల్లి రఘురామిరెడ్డి, గుమ్మడి రమేష్, గుమ్మలంపాటి కళ్యాణ్ యాదవ్, గోసు మధు యాదవ్, దేగ సురేష్ యాదవ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వి ఎస్ యూ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ స్పెషల్ క్యాంపు.

నెల్లూరు మేజర్ న్యూస్: విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్‌ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు స్పెషల్ క్యాంపు నిర్వహిస్తామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే.విద్యా ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మొదటి రోజు ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జి.విజయ్ ఆనంద్ కుమార్ విచ్చేసి స్పెషల్ క్యాంపును ప్రారంభించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదులు బయట నేర్చుకోవలసినది ఎంతో ఉందని దానికి ఎన్ ఎస్ ఎస్ ఒక మంచి ప్లాట్ ఫామ్ అని అన్నారు.ఎన్ఎస్ఎస్ ద్వారా సామాజిక కార్యక్రమాలలో పాల్గొని పొందటమే కాకుండా వ్యక్తిత్వ వికాసం కూడా మెరుగుపరుచుకోవడానికి సహాయపడుతుందన్నారు.
విద్యార్థులందరూ కమ్యూనిటీ డెవలప్మెంట్ సంబంధించిన వివిధ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని దేశాభివృద్ధిలో తమ వంతు పాత్రను పోషించాలని పిలుపునిచ్చారు.




తనంతరం మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించడంలో కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ పూనారు. ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ ఉదయ శంకర్ అల్లం, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కే.విద్యా ప్రభాకర్,డాక్టర్ ఏ. ప్రవీణ్ కుమార్, డాక్టర్ యు.అనిల్ కుమార్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న భరోసా, రాజన్న గ్యారెంటీ కరపత్రాల పంపిణీ

దుత్తలూరు మేజర్ న్యూస్ ఉదయగిరి నియోజకవర్గం వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి గెలుపే ధ్యేయంగా దుత్తలూరు మండలం సోమలరేగడ గ్రామ పంచాయతీలోని %బాజ, జా% కాలనీలో బూత్ ఇంచార్జి పెద్దిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో "జగనన్న భరోసా రాజన్న గ్యారంటీ"కరపత్రలను ప్రతి గడపకు ఇస్తూ, రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఉదయగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి



రాజగోపాల్ రెడ్డి ని మరియు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ మెంబెర్ శిముని భాస్కర్ రెడ్డి, చేజర్ల వెంకటసుబ్బారెడ్డి, శిముని చిన్నరెడ్డి, వంగూరు బ్రహ్మారెడ్డి మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మర్రిపాడులో పది పరీక్షలు ప్రశాంతం

మర్రిపాడు మేజర్ న్యూస్: మండల కేంద్రమైన మర్రిపాడు పదవ తరగతి పరీక్షా కేంద్రాల్లో సోమవారం పది పరీక్షలు ప్రశాంతంగా సాగాయి. మండలంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరీక్షా కేంద్రాలుగా అధికారులు నిర్ణయించి పరీక్షలు నిర్వహించారు. మర్రిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 169 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 156 మంది మాత్రమే హాజరవ్వడం జరిగింది. మరో 13 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజరయ్యారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రంలో 130 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 127 మంది విద్యార్థులు మాత్రమే హాజరయ్యారు. మిగతా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పరీక్షలు నడుపుతుండడంతో ప్రశాంతంగా మొదటి రోజున సాగాయి.

## "ఆనం"ను సన్మానించిన మధు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామంత్రి , ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డిని పట్టణంలోని 4వవార్డు తెలుగుదేశం నాయకుడు దాసరి మధుసూధనరావు శాలువా,పుష్పగుచ్ఛంలతో ఘనంగా సన్మానించారు. ఆనం ఆత్మకూరులో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా మధుసూధనరావు ఆయనను సన్మానించారు. ఆత్మకూరు టిడిపి అభ్యర్థిగా ఎంపికకావడం పట్ల మధుసూధనరావు హర్షం వ్యక్తంచేసి రామనారాయణరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో 4వవార్డు టిడిపి నాయకులు కాపా వెంకటసుబ్బయ్య, వై.సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాపర్వంలో ఎమ్మెల్యే అనుచరుడు

### -లబోదిబోమంటున్న గిరిజనుడు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ స్థలాల కబ్జాపర్వం అనాదిగా సాగుతుండగా ఏదేని మీడియాలో కన్పించగానే మర్నాడు హడావిడి చేయడం తూతూమంత్రంగా విచారణలు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం కానీ, ఒక్కచోటైనా తొలగించడం కానీ జరగకపోగా తాజాగా స్థానిక ఎమ్మెల్యే అనుచరుడు ఏకంగా టిడ్కోగృహాల వద్ద దాదాపు కోట్లు రూపాయల విలువచేసే 3ఎకరాల స్థలం కబ్జాకు పాల్పడుతున్నాడు. ఆ భూమికి తగిన హక్కులు సాధించే యత్నంలో ఉన్నాడని ఇటీవల ప్రచారం సాగుతుండగా మున్సిపల్ కమీషనర్ అక్కడ నాటిన స్థంభాలను తొలగించారు. అయినా ఆ నాయకుడు తనయత్నంలో ఉన్నాడని, అందులో భాగంగా అక్కడ ఓ గిరిజన బాధితురాలికి ఇల్లునిర్మించుకునేలా 5సెంట్లు స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఏడాదిగా అక్కడ ఒక చిన్న ఇల్లునిర్మించుకొని నివాసం ఉంటున్నారు. కబ్జానేత ఆ గిరిజనులు ఖాళీచేసి వెళ్ళాలంటూ బెదిరిస్తున్నాడంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని ఆ కుటుంబం వేడుకుంటోంది. మరి అధికారులు ఎలా స్పందిస్తారో, ఎలాంటి న్యాయం చేస్తారో చూడాల్సి ఉంది. ఈవిషయమై గిరిజనసంఘాలకూడా ఉద్యమించాలనే యోచనలో ఉన్నారని తెలుస్తోంది.

## టి.ముస్తాపురంలో పొగాకు

### బ్యారన్ దగ్ధం -10లక్షల నష్టం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం టి.ముస్తాపురంలో సోమవారం నాదెళ్ళ సుబ్బారావు అనే రైతుకు చెందిన పొగాకుబ్యారన్ అగ్ని ప్రమాదానికి గురికాగా దాదాపు 10లక్షల రూపాయల నష్టం వాటిల్లింది. పొగాకు క్యూరింగ్ జరుగుతున్న సమయంలో ఒక ఆకు గొట్టాలపై రాలిపడడంతో మంటలు రేగాయి. దాంతో బ్యారన్‌లో ఉన్న పొగాకు, పొయ్యి, గొట్టాలు, టైర్లు తదితరాలన్ని పూర్తిగా కాలిబూడదయ్యాయి. సమాచారం అందగానే ఆత్మకూరు అగ్నిమాపకకేంద్రం నుండి అగ్నిమాపకయంత్రం వచ్చి మంటనార్పే యత్నం చేశారు. దాదాపు 10లక్షల రూపాయల నష్టం వాటిల్లిందనిరైతు సుబ్బారావు తీవ్ర ఆవేదనతో తెలిపారు. సమాచారం అందగానే డి.సి.పల్లి పొగాకుబోర్డు సిబ్బంది ప్రకాష్, దివ్యలు వచ్చి పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

# ఆత్మకూరులో పట్టుసాధిస్తున్న "ఆనం"









### -కాపాడుకునే యత్నంలో "విక్రం"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం అభ్యర్థిగా పోటీచేయనున్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ఆర్థికశాఖామాత్యులు, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి పట్టు సాధిస్తున్నారు. చాపక్రిందనీరులా పలువురిని ఆకట్టుకుంటూ పార్టీలో చేర్చుకుంటున్నారు. ఆనం ఆత్మకూరులో పోటీచేస్తారా లేదా అంటూ కొద్దినెలలుగా రకరకాల పుకార్లు షికారు చేయగా ఎట్టకేలకు ఐదారురోజులక్రితమే అధిష్టానం అధికారికంగా ఆయన అభ్యర్థిగా ప్రకటించడం తెల్సిందే. ఇప్పటికే వైసిపి ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కొన్నినెలలుగా నియోజకవర్గంలో వివిద కార్యక్రమాలద్వారా కలియదిరుగుతున్న విషయం తెల్సిందే. అయితే రామనారాయణరెడ్డి అత్యంత ఆలస్యంగా ప్రవేశించినా స్వల్పసమయంలోనే చాపక్రిందనీరులా ఇతర పార్టీలవారిని, తంలో తనకు అనుచరులుగా ఉన్నవారిని కలుస్తూ అనేకమందిని రాబట్టుకుంటున్నారు. ఇప్పటికే చూస్తుంటే చేజర్ల మండలంలో మాజీ మండలాధ్యక్షుడు అన్నలూరు శ్రీనివాసులునాయుడును పార్టీలో చేరేలా ఒప్పించి పార్టీకండేవావేసి అక్కున చేర్చుకున్నారు. అదే మండలంలో తనకు గతంలో అనుచరులుగా ఉన్న మోదేపల్లి నవకృష్ణచౌదరి, పెంచలనాయుడులు ఆనంను అనుసరిస్తున్నారు. ఇంకా కొందరు ముఖ్యులు కూడా ఆ మండలంలో టిడిపిలో చేరేలా పావులు కదుపుతున్నారు. సంగం మండలంలో సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి టిడిపిలో చేరడంతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలను కూడా పార్టీలో చేర్చుతున్నారు. ఇంకా కొందరు నాయకులు పార్టీలోకి రానున్నారన్న ప్రచారం సాగుతోంది. మర్రిపాడు మండలంలో గతంలో అనుచరులుగా ఉన్న భీమవరం సొసైటి మాజీ అధ్యక్షుడు యర్రమల్ల చిన్నారెడ్డి ఆనంను అనుసరిస్తుండగా పొంగూరుకండ్రిక సర్పంచ్, ఆగ్రామ వైసిపి నాయకులు, కార్యకర్తలు పలువురు వచ్చి ఆనంను కలిసి తెలుగుదేశం తీర్థం స్వీకరించారు.కంపసముద్రంలో మల్లు శ్రీనివాసులురెడ్డి టిడిపిలో చేరారు. ఇంకా పలువురు మండల,గ్రామస్థాయి నాయకులు చేరనున్నారన్న ప్రచారం సాగుతోంది. ఏఎస్‌పేట మండలంలో నెల్లూరు మెడికేర్ హాస్పిటల్ డైరెక్టర్, వైసిపి జిల్లా ప్రధానకార్యదర్శి తెలుగుదేశంలో చేరారు. మాజీ రీకో డైరెక్టర్ నంది వివేకానందరెడ్డి ఆనం బాటపట్టారు. ఇంకా పలువురు మండల,గ్రామస్థాయి నాయకులు టిడిపిలో చేరేలా ఉన్నారన్న ప్రచారం సాగుతోంది. అనంతసాగరం మండలంలో ఇప్పటివరకు చూస్తే మెటుకూరు కృష్ణారెడ్డి, ఆనం మురళీరెడ్డి,పలువురు సోమశిల నాయకులు ఆనం బాటలోకి రాగా ఇంకా కొందరు కూడా రానున్నారని ప్రచారం సాగుతోంది. ఆత్మకూరు పట్టణంలో వైసిపి కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి ఐదారునెలలనుండే అధికారపార్టీపై తిరుగుబాటుబావుటా ఎగురవేసి అనం బాటను అనుసరిస్తున్నారు. గతంలో ఆయనకు అనుచరులుగా ఉండి వైసిపిలో కొనసాగిన చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, తోట సుబ్బారావు, గొట్టిగుండాల బుజ్జిరెడ్డి తదితరులు ఆనం వద్దకు చేరుకోగా జిల్లా ఆర్యవైశ్యసంఘ నాయకుల ఆధ్వర్యంలో ఆత్మకూరు ఆర్యవైశ్యసంఘ నాయకులు ఆనంను కలిసి టిడిపిలో చేరారు. ఒక వార్డు వైసిపి నాయకుడు రహీమ్‌కూడా ఆనంను కలిసి మద్ధతు ప్రకటించారు. ఆత్మకూరు రూరల్ మండలంలో కొందరు ఆనంవద్దకెళ్ళి టిడిపిలో చేరగా ఇంకా పలువురు చేరనున్నారని, ఆత్మకూరులో సీనియర్ నాయకుడు చల్లారవికుమార్‌రెడ్డి కూడా టిడిపి బాటపట్టారని, ఇంకా కొందరు కౌన్సిలర్లు కూడా చేరే అవకాశాలున్నాయన్న ప్రచారం సాగుతోంది. కాగా అధికారపార్టీ శాసనసభ్యులు మాత్రం తమ పార్టీనుండి ఎవరూ వెళ్ళకుండా పట్టుదలగా కృషి చేస్తున్నారని, అందుకు అన్ని ప్రయోగాలు చేస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలై 3రోజులే అయినందు ఇక ఆనం-విక్రం పోరు నువ్వానేనా అన్న చందంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

# మృతులకుటుంబాలకు "కంచి" ఆర్థికసాయం

### -నాలుగు కుటుంబాలకు 40వేలు పంపిణీ





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని ప్రభుత్వ జిల్లావైద్యశాలలో తమ శ్రీసాంబశివచారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రారంభించిన నిత్యాన్నదాన పథకాన్ని నిరంతరాయంగా జీవితకాలం కొనసాగిస్తామని ప్రకటించి ఏడాదికాలంగా సాగిస్తున్న ట్రస్ట్ చైర్మెన్, బృహత్తర నిత్యఅన్నదానప్రధాత కంచి పరమేశ్వరరెడ్డి మరో వినూత్న ఆర్థికచేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆరునెలలుగా కొనసాగిస్తుండగా సోమవారం ఇటీవల మృతిచెందిన నాలుగు కుటుంబాలకు,10వేల రూపాయల వంతున 40వేల రూపాయలు ఆర్థికసాయమందించారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎవరైనా మృతిచెందితే ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున ఆర్థికసాయమందించేలా నిర్ణయించానని ప్రకటించిన కంచి అక్టోబర్21వతేదీ నుండే ఈ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ఈమేరకుట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి, సభ్యులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి తదితరులు సోమవారం ఆత్మకూరులోని 18వవార్డు ప్రాంతంలో ఇటీవల మృతిచెందిన చెడిమాల లక్ష్మమ్మ కుటుంబాన్ని, పొంతగిరి పరంధామయ్య కుటుంబాన్ని ,10వవార్డుపరిధిలో మృతిచెందిన చలమల శంకర్‌రెడ్డి కుటుంబాన్ని, 5వవార్డు పరిధిలో మృతిచెందిన పసుపులేటి గురవయ్యకుటుంబాన్ని, ట్రస్ట్ చైర్మెన్ పరమేశ్వరరెడ్డి, ప్రతినిధులు పరామర్శించి ఆ కుటుంబాలకు 10వేల రూపాయల వంతున 40వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. మృతుల కుటుంబాల వారు దాతకు ధన్యవాదాలు తెలుపగా ఆయా ప్రాంత ప్రజాప్రతినిధులు, టైలర్స్‌అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొని మృతులకుటుంబాలకు ఆర్థికంగా చేయూత ఇచ్చిన దాత కంచి సేవానిరతిని కొనియాడి అభినందించి ధన్యవాదాలు తెలిపారు. సామాజికసేవ లక్ష్యంగా, మానవసేవయే మాధవసేవగా భావిస్తూ, సేవలోనే అత్యంత సంతృప్తి లబిస్తుందని, అందుకే తనవంతుగా తమ ట్రస్ట్ ద్వారా తన జన్మభూమి ఆత్మకూరులో సేవలందించాలని సంకల్పించానని, స్థానిక ప్రభుత్వ జిల్లా వైద్యశాలలో నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభించి కొనసాగిస్తున్నానని, దాంతో పాటు మున్సిపల్ పరిధిలో మృతిచెందిన వారి కుటుంబాలకు తమవంతుగా 10వేల రూపాయల ఆర్థికసాయమందించే కార్యక్రమాన్ని ప్రారంభించి అందరి సహకారంతో కొనసాగిస్తున్నానని పేర్కొంటున్న పరమేశ్వరరెడ్డి సేవలను వారు కొనియాడి ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిత్యాన్నదాన కార్యక్రమ పర్యవేక్షకులు, కంచి సన్నిహితులు మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం19 మార్చి 2024

## లోపభూయిష్ట ఎలక్ట్రిక్ స్కూటర్ ను వెనక్కి తీసుకొని, భాధితునికి 45 రోజుల్లోగా కొత్త వాహనాన్ని ఇవ్వాలంటూ తీర్పు.-జిల్లా జడ్జి జింకా రెడ్డి శేఖర్.



నెల్లూరు మేజర్ న్యూస్:బాధితుడికి ఇచ్చిన వాగ్దానానికంటే 50 శాతం తక్కువ మైలేజ్ ఇస్తున్న లోపభూయిష్ట ఎలక్ట్రిక్ స్కూటర్ ను వెనక్కి తీసుకొని కొత్త వాహనాన్ని ఇవ్వాలంటూ ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ ఫిడటో ఈ వీ కంపెనీని ఆదేశించారు. తప్పుడు ప్రకటనలు, వాగ్దానాలతో వినియోగారులను మోసం చేయవద్దంటూ హెచ్చరించారు. అన్యాయమైన వాణిజ్య పద్ధతులతో బాధితుడిని తప్పుదోవ పట్టించడం పై మండిపడ్డారు. వివరాల్లోకి వెళితే,నెల్లూరు పట్టణానికి చెందిన బెల్లపు సురేష్ బాబు 2022 మార్చి 7న ఈజీగో ప్లస్ మోడల్ ఎలక్ట్రిక్ స్కూటర్ ను నెల్లూరులోని సాయి సుదర్శన్ ఎలక్ట్రిక్ ఆటో మొబైల్స్ షోరూంలో రూ.87 వెలతో కొనుగోలు చేశాడు. స్కూటర్ పై మూడేళ్ల వారంటీను పొందాడు. స్కూటర్ లీటరుకు 100 కిలో మీటర్లు మైలేజ్ ఇస్తుందని కొనుగోలు సమయంలో కంపెనీ బాధితుడికి వాగ్దానం చేసింది. కానీ డెలివరీ తరువాత స్కూటర్ మైలేజ్ లీటరుకు 50 కిలో మీటర్లు మాత్రమే రావడాన్ని బాధితుడు గమనించాడు. కొనుగోలు చేసిన పది రోజుల్లోనే సెన్సార్ పనిచేయకపోవడం, బ్రేకులు ఫైల్ అవ్వడం జరిగాయి.. స్కూటర్ పనిచేయడం ఆగిపోయింది. స్కూటర్ ను మరమ్మతులు చేయమని లేదా కొత్త స్కూటర్ ను ఇవ్వమని బాధితుడు చాలా సార్లు అభ్యర్థించినా కంపెనీ అతని అభ్యర్థనను పట్టించుకోలేదు. దీంతో బాధితుడు జిల్లా వినియోగదారుల కోర్టును ఆశ్రయించాడు. కేసును విచారించిన న్యాయమూర్తి జింకా రెడ్డి శేఖర్ స్కూటర్ యొక్క లోపభూయిష్ట తయారీని గుర్తించాడు. మైలేజ్ పట్ల బాధితుడిని తప్పుడు దోవ పట్టించడం తగదని హెచ్చరించాడు. లోపభూయిష్ట వాహనాన్ని వెనక్కి తీసుకొని.. భాధితునికి 45 రోజుల్లోగా కొత్త వాహనాన్ని ఇవ్వాలంటూ తీర్పు ఇచ్చారు. కోర్టు ఖర్చుల నిమిత్తం రూ.5 వెలు చెల్లించాలని పేర్కొన్నారు. తీర్పు లో మెంబర్ బాలసుధ పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ మీడియాలో పొలిటికల్ ప్రకటనలకోసం ఎం.సి.ఎం సి అనుమతి తప్పనిసరి.

## పెయిడ్ న్యూస్ నిశిత పరిశీలన.



నెల్లూరు,మేజర్‌న్యూస్:ప్రసార మాధ్యమాలలో ప్రచురితమయ్యే పెయిడ్ న్యూస్ నిసితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ ఎంసీఎంసీ సభ్యులకు సూచించారు. సాధారణ ఎన్నికల కోసం ఏర్పాటు చేస్తున్న ఎం. సి. ఎం.సి కమిటీ మీడియా సెంటర్ ను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సోమవారం సందర్శించి దిశా నిర్దేశం చేశారు. ఎం సి ఎం సి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఈ సారి పెయిడ్ న్యూస్,సోషల్ మీడియా పై గట్టి నిఘా వుంచిందని అందువల్ల ఎం సి ఎం సి కమిటీ అప్రమత్తంగా ఉండి పెయిడ్ న్యూస్ ను పర్యవేక్షించాలన్నారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రసార అనుమతి కోసం వచ్చే పొలిటికల్ అడ్వర్టైజ్మెంట్లను ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు ఉన్నాయో లేదో పరిశీలించి ప్రీ సర్టిఫికేషన్ చేయాలన్నారు. సర్టిఫికేషన్ కోసం వచ్చే ధరకాస్తులను వరుస క్రమం ప్రకారం అనుమతి మంజూరు చేయాలన్నారు. అందుకనుగుణంగా రిజిస్టర్ లు నిర్వ హించాలాన్నారు. అనుమతి లేకుండా ప్రసారం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియా సెంటర్లో అందుబాటులో వుంచి మీడియా కు సమయానికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎస్. లవన్న, ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి పి.నాగసాయి సూరి, డిఐపిఆర్ఓ కే.సదారావు సీనియర్ పాత్రికేయులు వి. నరసింహులు, సోషల్ మీడియా ప్రతినిధి ఎస్. విక్రమ్ అహ్మద్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత ఎన్నికల సంఘం నిబంధనలను రాజకీయ పార్టీల నాయకులు పూర్తిగా అర్థం చేసుకోవాలి.

**- నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా ఎటువంటి ఖాళీలు లేకుండా పూర్తి చేయాలి**

**- అన్ని వివరాలను నామినేషన్ లో పొందుపరచాలి**

**- నామినేషన్ ఫామ్-ఎ, ఫామ్ బి లో ఇంకుతో మాత్రమే సంతకం చేయాలి**

**- ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగానికి సహకరించండి**

**- చివరి వరకు వేచి ఉండకుండా అన్ని అనుమతులు ముందుగానే తీసుకోవాలి**

**- ప్రశాంత వాతావరణంలో పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేద్దాం**

**- జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్**



నెల్లూరు,మేజర్‌న్యూస్: ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, రాజకీయ పార్టీల పరస్పర సమన్వయం ఎంతో అవసరమని, రాజకీయ పార్టీల నాయకులు భారత ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అర్థం చేసుకొని జిల్లా యంత్రాంగానికి తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అందరూ నామినేషన్ల పత్రాలు, అఫిడవిట్ లో తప్పులు లేకుండా సమర్పించడం, నూతన బ్యాంక్ అకౌంట్ ప్రారంభించడం, అభ్యర్థుల ఖర్చు వివరాలు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లింపు, వాహనాలు, సమావేశాలు, సభలు,ర్యాలీలకు అనుమతులు మొదలైన అంశాలకు సంబంధించి నిబంధనలను క్షుణ్ణంగా అర్థం చేసుకుని ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల ప్రక్రియలో జిల్లా యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని కోరారు. ఏప్రిల్ 18న ఫామ్-1 విడుదల చేస్తూ ఏ ఏ ప్రాంతాల్లో నామినేషన్లు స్వీకరిస్తామో తెలియజేస్తామన్నారు. నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా ఉంటారని, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి సబ్ కలెక్టర్, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆర్డీవోలు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జాయింట్ కలెక్టర్, నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి మున్సిపల్ కమిషనర్, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డీవో నెల్లూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ కలెక్టర్ తెలుగు గంగ, ఉదయగిరి నియోజకవర్గానికి ఆత్మకూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వెంకటగిరి నియోజకవర్గానికి తిరుపతి సబ్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సెక్యూరిటీ డిపాజిట్ గా 25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి రూ 10 వేలు చెల్లించాల్సి ఉంటుందని, అన్ని జనరల్ స్థానాలు అయినప్పటికీ ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మినహాయింపు ఉంటుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు పూర్తి చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఇటువంటి తప్పులు, కొట్టివేతలు లేకుండా అన్ని ఖాళీలను పూర్తిగా నింపాలన్నారు. ఫామ్ ఏ, ఫామ్ బి లలో ఇంకుతో మాత్రమే సంతకాలు చేసి ఉండాలని సూచించారు. అన్ని సరైన పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేసి ప్రమాణం చేయాలని చెప్పారు. అభ్యర్థులు భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు తేదీలను రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎప్పటికప్పుడు గుర్తుంచుకోవాలని, దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ జరగనుండగా, మన రాష్ట్రంలో నాలుగో విడతలో పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని, 29న నామినేషన్ల విత్ డ్రా ఉంటుందన్నారు. మే 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ముగుస్తుందన్నారు. జూన్ 6 తో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ వెల్లడించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను అభ్యర్థులు ఫామ్ 26 ద్వారా అందజేయాల్సి ఉంటుందని, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసే సమయంలో 100 మీటర్ల దూరం వరకే వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆపై మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆర్ వో చాంబర్లో అభ్యర్థితోపాటు మరో నలుగురికి ప్రవేశం ఉంటుందని చెప్పారు. భారీ ర్యాలీలు, సభలు, ప్రచారాలకు ముందస్తుగానే సంబంధిత ఆర్వో వద్ద అనుమతి తీసుకోవాలని సూచించారు. సెక్షన్ 127 ఏ ప్రకారం అన్ని ప్రింటింగ్ ప్రెస్ ల నిర్వాహకులు తాము ప్రచురిస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు, ఇతర ప్రచార ముద్రణపై పబ్లిషర్ వివరాలు ముద్రించాలని, అలాగే ప్రింటర్లు తాము ప్రింట్ చేసే ప్రచార అంశాలపై తెలియ జేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, ట్రైన్ కలెక్టర్ సంజనాసింహ, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు వైయస్సార్సీపి నుంచి మురళీధర్ రెడ్డి, టిడిపి నుంచి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, రసూల్, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నుంచి బాల సుధాకర్, సిపిఎం నుంచి అజయ్ కుమార్, పెంచల నరసయ్య, నగేష్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# కుళాయి పన్ను బకాయిదారుల కనెక్షన్లు తొలగించండి

**- కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్.,**



నెల్లూరు,మేజర్‌న్యూస్: నగర వ్యాప్తంగా కుళాయి పన్నులు చెల్లించని మొండి బకాయిదారులను గుర్తించి వారి మంచినీటి సరఫరా కనెక్షన్లు తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్, ఐ.ఏ.యస్., సచివాలయ కార్యదర్శులకు ఆదేశించారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు, సచివాలయం అడ్మిన్ కార్యదర్శులు, అమెనిటీస్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర వ్యాప్తంగా నిరంతరం మంచినీటి సరఫరా నిర్వహణ నిమిత్తం పన్నులను బాధ్యతగా చెల్లించి ప్రజలంతా సహకరించేలా అవగాహన కల్పించాలని కార్యదర్శులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ఆస్తి మరియు ఖాళీ స్థలం పన్నుల విషయంలో ఈ ఆర్థిక సంవత్సరం వరకు ఉన్న బకాయిలు మరియు ఈ ఆర్థిక సంవత్సరం 2023 - 24 రెండవ అర్ధ సంవత్సరం వరకు పన్నులపై విధించిన అపరాధ రుసుము (వడ్డీ) ను ఏక మొత్తంలో చెల్లింపుతో వడ్డీ మాఫీ చేస్తున్నట్లు తెలియజేసారు. పన్ను చెల్లింపుదారులు బకాయి ఉన్న మొత్తాన్ని ఈ ఆర్థిక సంవత్సరానికి తేది. 31-03-2024 లోపు ఏకమొత్తంలో చెల్లించినట్లైతేనే ఈ వడ్డీ మినహాయింపు వర్తిస్తుందని తెలిపారు. ఆస్తి పన్ను చెల్లింపుదారులు, ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని వడ్డీ మినహాయింపు లబ్ది పొందాలని కోరుతున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

పై తెలిపిన పన్నులను నగర పాలక సంస్థ కార్యాలయంలోని పన్నుల వసూల కౌంటర్ తో పాటు నగర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్పెషల్ కౌంటర్లలో చెల్లించవచ్చునని, అదేవిధంగా పన్నులను ఆన్-లైన్ ద్వారా (https://cdma.ap.gov.in) నెట్-బ్యాంకింగ్ ద్వారా కానీ, డెబిట్ / క్రెడిట్ కార్డు ల ద్వారా కానీ, UPI ద్వారా కానీ చెల్లించవచ్చని తెలిపారు. మార్చి నెల ముగిసేందుకు ఉన్న మరో 12 రోజుల కాలవ్యవధిని సద్వినియోగం చేసుకుని, నగర పాలక సంస్థ రెవెన్యూశాఖ అధికారులు, సచివాలయ అడ్మిన్, అమెనిటీస్ కార్యదర్శులు పన్ను చెల్లింపుదారులను నేరుగా కలిసి బకాయిల వసూళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ శర్మద, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఎస్.ఈ సంపత్ కుమార్, రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి పరిచయ కార్యక్రమం

**దుత్తలూరు మేజర్ న్యూస్**దుత్తలూరు భారత్ పెట్రోల్ బంక్ ఆవరణలో బుధవారం నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ల ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ పరిచయ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ పే లపూడి వెంకటరత్నం సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి పాల్గొంటారన్నారు కావున పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనిజ యప్రదం చేయాలని ఆయన కోరారు

## సిక్స్ యార్డ్స్ ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ కమ్ సేల్.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని మినీ బైపాస్ జిపిఆర్ గ్రాండ్ నందు, గ్రాండ్ గా ఎగ్జిబిషన్ కమ్ సేల్ జరుగుతుంది. ఈ సందర్భంగా ఆర్గనైజర్ బండి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ సేల్ 18-03-2024 నుండి 20-03-2024 జరుగుతుంది. ఇక్కడ అన్ని రకాల కోల్ కత్తా శారీస్, మంగళగిరి శారీస్, డిజైనర్ శారీస్, కలంకారి శారీస్, కాటన్ శారీస్, కాటన్ షూస్ దొరుకుతాయని తెలిపారు. జ్యువెలరీలో సిల్వర్ జూబ్లీ 92.5 జ్యువెలరీ, రకరకాల పచ్చళ్ళు ఇక్కడ దొరుకుతాయి అని పేర్కొన్నారు. సింహపురి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రావణి, సిరివల్లి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలో సోమవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి మండల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెయింట్ మేరీ గండిపాలెం జిల్లా పరిషత్ పాఠశాల గురుకుల పాఠశాల మొత్తం 520 మంది విద్యార్థులు గాను 17 మంది విద్యార్థులు గై హాజరయ్యారు విద్యార్థు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు పోలీసులు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏ ఎస్ పేట మండల కేంద్రంలో సోమవారం జరిగిన మొదటి రోజు పది పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలో ఉన్న జడ్పీ హైస్కూల్, ఏపీ మోడల్ స్కూల్, రెండు పరీక్ష కేంద్రాల్లో 286మందికి 268మంది విద్యార్థులు హాజరయ్యారని మోడల్ స్కూల్, శ్రీ దీపు, జడ్పీ స్కూల్, వాణి, డిపార్ట్మెంట్ అధికారులు, కామేశ్వరి, పెంచలయ్య, తెలిపారు. అలాగే 18 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. మొదటి రోజు ప్రథమ భాషకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30,గంటల వరకు పరీక్ష నిర్వహించారు. అలాగే ఏ ఎస్ పేట జడ్పీ హైస్కూల్ లో జరుగుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ నిర్వహించారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. అలాగే ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్ఐ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు అలాగే స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ మంజులమ్మ, ఆధ్వర్యంలో రెండు పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ క్యాంపు లు ఏర్పాటు చేశారు

## జిల్లా వైసీపీ అధ్యక్షులు ఎమ్మెల్సీ పర్వతరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్......** శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్సార్సీపీ నూతన జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి కొండ్రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ సమీపంలోని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి నివాసంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో ఘనంగా సత్కరించి అభినందన తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంలో తనను కలిసి అభినందించిన నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ రెడ్డి రంగారెడ్డిని, వైస్సార్సీపీ నాయకులకు ఎమ్మెల్సీ పార్వతి రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు మంగళ పూడి శ్రీకాంత్ రెడ్డి, వైస్సార్సీపీ నాయకులు నాగ శ్రీనివాసులు రెడ్డి, షేక్ రసూల్ తదితరులు ఉన్నారు.



## నేడు విజయసంకల్పయాత్ర

**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు పంచాయతీ సచివాలయం 5 పరిధిలో విజయ సంకల్ప యాత్ర మంగళవారం నిర్వహిస్తున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు రానున్న సార్వత్రిక ఎన్నికలలో దృష్టిలో ఉంచుకొని ఎన్నికల సిద్ధమై ఉదయగిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాసంకల్పయాత్ర జరుగుతుందని తెలిపారు సచివాలయ పరిధిలోని బొమ్మరాజూచెరువు వింజమూరు బీసీ కాలనీ జై భీమ్ నగర్ సుజాతనగర్ ఎస్టి కాలనీలలో ఈ విజయ సంకల్ప యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు కావున మండలంలోని జడ్పిటిసి సభ్యులు ఎంపీపీ సొసైటీ చైర్మన్ సర్పంచులు ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి వివిధ విభాగాల చెందిన ప్రతినిధులు నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

## డీకే డబ్ల్యూ కళాశాల విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్.

**నెల్లూరు మేజర్ న్యూస్:**విక్రమ సింహపురి యూనివర్సిటీ జాతీయ సేవా పథకం వారి ఆదేశాల మేరకు, డీకే ప్రభుత్వ మహిళా కళాశాల, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ -%×% కొండ్ల పూడి గ్రామం నందు విద్యార్థులు వారం రోజులపాటు స్పెషల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. సోమవారం నాడు గ్రామం నందు సర్వే నిర్వహించి, ఓటు ప్రాముఖ్యత గురించి అవగాహన కార్యక్రమం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఓటు అవగాహన చైతన్యాన్ని గ్రామస్తులకు కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గిరి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్స్, పి. ఉమామహేశ్వరి, డాక్టర్ వై. దివ్య, డాక్టర్ వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభంజనం ఖాయం : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**: ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాం**

**: సంక్షేమాభివృద్ధి అందించిన జగనన్న వెంటే ప్రజలు**

**: పాడేరు, బీవీకండ్రిక, సీవీకండ్రిక, చిత్తలూరులో విజయీభవయాత్ర**



రాష్ట్ర ప్రజలందరికి సంక్షేమాన్ని, అభివృద్ధిని అందచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెంట నడిచేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని, రాష్ట్రంలో జనమందరి మద్దతుతో వైఎస్సార్సీపీ మళ్లీ ప్రభంజనం సృష్టిస్తుందని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.ఎమ్మెల్యే మేకపాటివిక్రమ్ రెడ్డి నిర్వహిస్తున్న విజయీభవయాత్ర సోమవారం చేజర్ల మండలం పాడేరు, బీవీకండ్రిక, సీవీకండ్రిక, చిత్తలూరు గ్రామాల్లో నిర్వహించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. విజయీభవయాత్రలో సాగిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ప్రజలతో ముఖాముఖీ మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల సంక్షేమాన్నిప్రజలకు వివరిస్తూ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, ప్రజలు తమ దృష్టికి తెచ్చిన అభివృద్ధి పనులను వివరించేందుకు విజయీభవయాత్రను కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు.పాడేరు గ్రామంలో జరిగిన విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి మాట్లాడుతూ గత ఐదేళ్ల కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ పథకాల కింద రూ.8.97 కోట్ల వరకు ప్రజలకు అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.13.7 లక్షలు అభివృద్ధి పనులకు అందచేశామని, 159 మంది రైతుల భూసమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. 16 బోర్లు ఏర్పాటుకు రూ.28 లక్షలు అందచేయడం జరిగిందని అన్నారు. జగనన్న లే అవుట్లకు రూ.25 లక్షలు, స్వంతస్థలం కలిగిన వారికి రూ.34.8 లక్షలు అ,దచేయడం జరిగిందని అన్నారు. పాడేరులో నూతన దేవాలయం ఏర్పాటుకు రూ.10లక్షలు మంజూరు చేశామని అన్నారు. .వచ్చే ఐదేళ్ల కాలంలో గ్రామస్తుల కోరిన మేరకు అవసరమైన మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందచేస్తామని అన్నారు. పాడేరు వాగు పైప్ కల్వర్టు నిర్మాణం, బోడిపాడు-పాడేరు తారురోడ్డు నిర్మాణం, చెరువు కట్ట మరమ్మతులు, ముస్లిం శ్మశానవాటిక ప్రహరీగోడ ఏర్పాటుతో పాటు సిమెంటు, గ్రావెల్ రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలన్నింటిని పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నామని పేర్కొన్నారు.

అదే విధంగా చిత్తలూరు పంచాయతీలో సంక్షేమాభివృద్ధికి రూ.8.76 కోట్లు అందచేయడం జరిగిందని వివరించారు. గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా రూ.40 లక్షలు అందచేశామని, నియోజకవర్గంలోనే అత్యధికంగా చిత్తలూరులో రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. గ్రామంలో 358 మంది రైతులకు సంబంధించి సుమారు 878 ఎకరాల్లో భూ సమస్యలను పరిష్కరించడం జరిగిందని వివరించారు. ఈ గ్రామస్తులు కోరిన మేరు చెన్నకేశవస్వామి ఆలయ పునరుద్ధరణ కోసం నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు.ఐదేళ్ల కాలంలో సంక్షేమ అభివృద్ధిని అందించిన జగనన్న ప్రజలందరి ఆకాంక్షలను నెరవేర్చారని అన్నారు. కోట్లాది రూపాయలు సంక్షేమాన్ని అందించి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేశారని, గ్రామీణ ప్రాంతాల్లో శాశ్వత అభివృద్ధితో మార్పులు మనం కళ్ళారా చూస్తున్నామని అన్నారు. ప్రజలందరి సంక్షేమ ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని, మే 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి 175కు 175స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.ఈ కార్యక్రమం లో చేజర్ల మండల అధ్యక్షుడు తూమాటి విజయ బాస్కర్ రెడ్డి మరియు మండలంలోని నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు 360 మంది హాజరు



**జలదంకి, మేజర్ న్యూస్ :-**జలదంకి మండలంలో అన్ని స్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులు 360 మంది పరీక్ష లకు హాజరు అయ్యారు. సోమవారం తెలుగు పరీక్ష తో ప్రారంభం అయ్యాయి. విద్యార్థులకు సమయాపాలను ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు చేస్తున్నారు పరీక్షా కేంద్రాల్లోకి పంపిస్తున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కూడా పరీక్షా కేంద్రాల్లో అన్ని వస్తున్నాయి ఏర్పాటు చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు వారి ఉపాధ్యాయులు రక్షా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తూ వారిని పరీక్షా కేంద్రాల్లోకి పంపించారు.

## ఈనెల 20వ తేదీన కోవూరు తెదేపా ఆత్మీయ సమావేశం:: వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి




**(సూర్య మేజర్ న్యూస్ నెల్లూరు)**కోవూరు నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలతో ఈనెల 20వ తేదీన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు కోవూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అందరూ తప్పకుండా పాల్గొనాలని అలాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తకు తన అందుబాటులో ఉంటానని, ఎవరు వచ్చినా ప్రతి ఒక్కరిని పలకరిస్తానని, అలాగే వారు బాగోగులు చూసుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పోలవరం రెడ్డి శ్రీనివాసరెడ్డి మరియు దినేష్ రెడ్డి తో భేటీ అయ్యి కాసేపు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గం నుండి తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ప్రశాంతంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు.

### 14 సెక్షన్ అమలు.



**ముత్తుకూరు, మార్చి 18 (మేజర్ న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం కావడం జరిగింది. సోమవారం ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థిని విద్యార్థులు ఆయా పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకున్నారు. మండల కేంద్రం పరీక్షా కేంద్రాలతో పాటు ఇతర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ శాఖ బందోబస్తు నిర్వహించింది. 144 సెక్షన్ అమలు చేసింది. ఉపాధ్యాయులు విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు తీసుకొచ్చారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య పరీక్షలు జరిగినాయి.

## మంద కృష్ణమాదిగను కలిసిన ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ నాయకులు

### పోరాటంలో మాదిగ యువత భాగస్వామ్యం కావాలి.



**దుత్తలూరుమేజర్ న్యూస్ (ఉదయగిరి).**ఎస్సీ వర్గీకరణ కోసం చేసే పోరాటంలో మాదిగ యువత భాగస్వామ్యం కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ పేర్కొన్నారు. అనంతపురం జిల్లా తాడిపత్రి నుంచి ఒంగోలు వెళుతున్న ఆయన్ను సోమవారం దుత్తలూరులో ఎమ్మార్పీఎస్, వీహెచ్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు మర్యాదపూర్వకం గా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ అంకాక్షను నెరవేర్చేందుకు, ఈ తరాలకు, వచ్చే తరతరాల బిడ్డలకు భవిష్యత్తును అందించేందుకు రిజర్వేషన్ల కోటాలో న్యాయమైన వాటా కోసం పోరాటం చేయాలన్నారు రాజకీయాలు, జెండాలకతీతంగా జాతి యావత్తును సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. అందరితో చర్చించి పోరాబాన్ని వేగవంతం చేయాలన్నారు. అలాగే వికలాంగుల పింఛన్ రూ. 3 వేల నుంచి రూ. 6 వేలకు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గొల్లపల్లి శ్రీనివాసులు, వందిటి అంబేద్కర్, గోచిపాతల వెంకటేశ్వర్లు, గంగపట్ల సింహాద్రి, ఆర్జన్ ఆనంద్. రవి, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు రూరల్ టిడిపిలో భారీ చేరికలు

**- 12,17వ డివిజన్లో నుంచి వలసలు**

**- రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం.**

**- రూరల్ టిడిపి ఇన్చార్జ్: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్**నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్, రాజుపాలెం కు చెందిన జాలది సురేంద్ర బాబు, కలివెళపాలెం కు చెందిన మొద్దు ముని చంద్ర, లేబూరు లక్ష్మణ్, 17వ డివిజన్ ఆకుతోటకు చెందిన జోగి నాగేంద్ర, తిరుమూరు సుశాంత్, మాదరాజు గూడూరుకు చెందిన దాసరి ప్రదీప్, దాసరి మదన్, బందిల నిషిత్ వారి మిత్రబృందం నేడు నెల్లూరు రూరల్ టిడిపి కార్యాలయంలో నెల్లూరు రూరల్ టిడిపి ఇంఛార్జి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మరియు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరినవాళ్ళు అందరూ కలిసికట్టుగా పనిచేసి, రూరల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. 57% ఓట్లతో, 160 ఎమ్మెల్యే స్థానాలు, 25 పార్లమెంటు స్థానాలతో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ కూటమి అధికారంలోకి వస్తుందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పై కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు దొడ్డపనేని రాజా నాయుడు, జెన్ని రమణయ్య, క్లస్టర్ ఇంఛార్జి సాబీర్ ఖాన్, సర్పంచ్ చిట్టిబొయిన వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ మండల ఉపాధ్యక్షులు వేడిచర్ల వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకులు ఊటుకూరు దత్తాత్రేయ, పంట్రంగి అజయ్, గుంజి శ్రీనివాసులు, చెంచు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం



**కలువాయిమేజర్ న్యూస్** మండలం లో 10 తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం గా ప్రారంభం అయ్యాయి. పరీక్షలు మొదటి రోజు కావడం తో పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థుల తల్లిదండ్రులతో భారీగా రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. పిల్లలకు ఆల్ ది బెస్ట్ చెప్పి తల్లిదండ్రులు వెనుతిరిగారు. ఈ సందర్భంగా మండలం లోని మూడు పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. ఈ పరీక్ష కేంద్రాలలో రెగ్యులర్ 369 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు, అదే విధంగా సప్లమెంటరీ 67 మంది రాస్తున్నారు అని అధికారులు తెలిపారు.

## గంగపట్నం నుండి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలవడానికి తండోపతండాలుగా మహిళలు



**(సూర్య మేజర్ న్యూస్ నెల్లూరు)**కోవూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని కలవడానికి పల్లె జనం తండోపతండాలుగా తరలివచ్చారు. ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామానికి చెందిన చేవూరు శ్రీనివాసరెడ్డి, చేవూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు విపిఆర్ నివాసానికి చేరుకొని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని చేవూరు శ్రీనివాసరెడ్డి శాలువా మరియు పుష్పగుచ్చంతో సత్కరించారు. అనంతరం కాసేపు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పల్లె మహిళలతో మాట్లాడారు. అక్కడ ఉన్న మహిళలందరూ రాబోయే ఎన్నికలలో కోవూరు నియోజకవర్గంలో గెలుపొందేది మీరే అని ధీమా వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గంగపట్నం గ్రామం నుండి మరియు గడ్డ కాలవ సంఘం నుండి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## ఎన్నికల నియమావళిని ప్రభుత్వ అధికారులందరూ అనుసరించాలి.ఎంపీడీఓ ప్రభాకర్



**కలువాయి మేజర్ న్యూస్** మండలంలోని కుల్లురు పంచాయతీ లో రాజకీయ నాయకులు బ్యానర్లు, వాల్ పోస్టర్లను పంచాయతీ సిబ్బంది తొలగించారు..అనంతరం ఎంపీడీఓ ప్రభాకర్ మాట్లాడుతూ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ నిన్న వచ్చిన సందర్భంగా 24 గంటల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉన్న రాజకీయ నాయకుల ఫోటోలు,బ్యానర్లు తొలగించమన్నారు. అధికారులు ఎన్నికల కోడ్ ను పక్కాగా అమలు చేయాలన్నారు. ప్రభుత్వ అధికారులు ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనకూడదని తెలిపారు. ఈ కోడ్ అధికారులకు కూడా వర్తిస్తుందన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ప్రకటించినందున గ్రామాల్లో 48 గంటలలోపు ప్రజాప్రతినిధుల ఫోటోలు, ఫ్లెక్సీలు తొలగించాలని తెలిపారు. అదేవిధంగా మండలంలో మూడు చోట్ల చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు , కనుక ప్రజలు నిష్పక్షపాతంగా వారికి నచ్చిన విధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు, ఓటు హక్కు వినియోగించడం లో ఎవరైనా ఇబ్బందులు గురి చేస్తే తమ దృష్టికి తీసుకువస్తే చట్టపరచడం తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఈఓపిఆర్డి రమేష్, సచివాల సిబ్బంది ఉన్నారు.

# నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్లో కార్యకలాపాలు పూర్తి స్థాయిలో పటిష్టం చేయాలి





**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్లో కార్యకలాపాలు పూర్తి స్థాయిలో పటిష్టం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో సి విజిల్, ఓటర్ హెల్ప్ లైన్ , స్టాట్యూటరీ రిపోర్ట్స్, సోషల్ మీడియా విభాగాలలో సిబ్బంది ఆన్లైన్లో చేస్తున్న విధులను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ లో నిర్వహించవలసిన పనులపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం నోడల్ అధికారులతో సమావేశమయ్యారు. ఓటు హక్కు వినియోగం, స్వీప్ కార్యక్రమాలు, యంత్రాంగం చేపడుతున్న కార్యకలాపాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసే వాటిని జాగ్రత్తగా పరిశీలించి పెయిడ్ న్యూస్ అయినట్లయితే నిర్ధారణ కోసం ఎంసీఎంసీ కి పంపాలన్నారు. మోడల్‌కోడ్ ఆఫ్ కాంటాక్ట్, మాన్ పవర్, ఎన్నికల వ్యయం, సీజర్స్ కు సంబంధించిన నోడల్ అధికారులతో సమీక్ష చేశారు.సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వికాస్ మర్మత్, వివిధ విభాగాల నోడల్ అధికారులు పద్మావతి, సుస్మిత ,కన్నమ నాయుడు ,తిరుపతయ్య ,చిరంజీవి, వినీల్ విజయ్ కుమార్, రాజశేఖర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రావెల్ మాఫియా కి ఎన్నికల కోడ్ వర్తించదా... దళిత సంఘర్షణ సమితి ఎస్.మల్లి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి రాష్ట్రంలో ఎన్నికల నజరానా మోగింది. కావలి నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలు సక్రమంగా కావడం లేదని ఏదేచ్ఛిగా గ్రావెల్ మాఫియా బడుగు బలహీన వర్గాల భూముల్లో యదేచ్ఛగా విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వుకొని కోట్ల రూపాయలు గడుస్తున్నారని గడిపి గడుస్తున్నారని దళిత సంఘర్షణ సమితి ఎస్.మల్లి తెలిపారు.కావలి నియోజకవర్గంలో బుడమగుంట, ఆమలూరు, తిప్ప వద్ద యదేచ్ఛగా గ్రావెల్ తవ్వుతున్నందున అందువలన వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలతో కలిసి సోమవారం ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ సీనా నాయక్ వినతి పత్రాన్ని అందించారు. అనంతరంఎస్. మల్లి మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లో ట్రావెల్ మాఫియా కోట్ల రూపాయలు గడిస్తున్న స్థానిక వీఆర్వోలు, తాసిల్దారులు పట్టించుకోవడంలేదని వారు కూడా దీనిలో భాగస్వామ్యులై ఉన్నందువలన యదేచ్ఛగా వారు చేస్తున్న అక్రమాలకు వీరు గ్రీన్ జెండా ఊపుతున్నారని తెలిపారు. అమ్ములూరులో 363 సర్వే నెంబర్లు 300 ఎకరాలకు పైగా గ్రావెల్ తోవ్వుకొని అమ్ముకుంటున్నారని తెలిపారు. అలాగే కోరుకుంట దగ్గర 2000 ఎకరాలు తిప్ప దగ్గర 150 ఎకరాలు అక్రమ గ్రావెల్ తవ్వకాలు కొనసాగిస్తున్నారని తెలిపారు.

ఎస్సీ ఎస్టీ కాలనీలో నిద్రలేకుండా వాహనాలు తిరుగుతున్నాయని, ప్రశ్నిస్తే



తాసిల్దార్ పరిమిషన్ ఇచ్చిన ఇచ్చారని చెబుతున్నారని, పేదలకు భూ పంపిణీ పెట్టినా 1000 ఎకరాల అధికార పార్టీని అడ్డం పెట్టుకొని ధ్వంసం చేశారని తెలిపారు. ఎలక్షన్ కోడ్ వచ్చిన లెక్కచేయడం లేదని తెలిపారు. ఎక్కడ గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్న కఠిన చర్యలు తీసుకోకపోతే ఆ తాసిల్దార్ బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవూరు బాబు సాల్మన్ కాకి అంకయ్య, జెడ్డా వాసు, బంగారయ్య బుడంగుంట కాలనీ వాసులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎవరు ఎన్ని అసత్య ఆరోపణలు చేసిన కావ్య విజయం ఖాయం.... గుర్తుంచుకోండి. టిడిపి నాయకులు.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో సోమవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి విజయం ఖాయం అవడంతో ఆయనపై కొన్ని దుష్ట శక్తులు వ్యక్తిగత దూషణకు దిగుతున్నారని కావలి టిడిపి నేతలు పేర్కొన్నారు వారు మాట్లాడుతూ, ఏ ఎన్నికల్లో కూడా వారు నివసించేటువంటి వార్డులోనే బూతుల్లో మెజార్టీ తెచ్చుకోలేని వాళ్లు వలస పక్షులు కృష్ణారెడ్డి పై విమర్శ చేయడం సిగ్గుచేటు అన్నారు. వైసిపి మొత్తం విధ్వంసక పాలన కాదా... అని వారు ప్రశ్నించారు. కావలిలో ఎన్టీఆర్ విగ్రహం కూల్చింది ఎవరు? అమృత పథకంపైలాన్ కూల్చింది ఎవరు...? వైసీపీ ప్రభుత్వం కాదా... అని ప్రశ్నించారు. జర్నలిస్టులపై దాడులు జరిపించింది వాస్తవం కాదా... రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జర్నలిస్టులను విడదీసింది వైసీపీ కాదా... అని ప్రశ్నించారు అన్నపూర్ణ శీను తెలుగుదేశం పార్టీలో కృష్ణారెడ్డికి టికెట్ రాగానే చెడ్డవాడు అయ్యాడా.. అని వారు ప్రశ్నించారు. ప్రజాహితంగా ఎన్నికలు జరగాలని టిడిపి శ్రేణులలో నైతిక స్ఫూర్తిని నింపుతూ, కొత్త జోష్ చూపడం కృష్ణారెడ్డి చేసిన తప్ప ఎన్నో ఫ్యాక్టరీలు పరిశ్రమలు స్థాపించి పారిశ్రామికవేత్తగా తను ఎంతోమంది బడుగు బలహీన వర్గాల్లోనే జీవితాల్లో వెలుగు నింపి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం తప్ప కావలి పాత ఊరు గురించి మాట్లాడడానికి పాత ఊర్లో నాయకులు లేరా వైసిపి ప్రభుత్వం లో అభిరుచిందని చెబుతున్న నువ్వు టిడిపిని మోసం చేస్తూ ఇన్ని రోజులు కోవర్టుగా



పనిచేసేవా అని అన్నారు కావ్య కృష్ణారెడ్డి జోలికి వస్తే ప్రజలే తరిమి తరిమి కొడతారని ఎవరిని ఆదరించాలో ప్రజలు ఇప్పటికే సిద్ధమైపోయి ఉన్నారని తెలిపారు. మాలమహానాడు నుండి వలస పక్షిగా వచ్చిందని ఎక్కడ నుండు వచ్చి కావలిలో దండకం మొదలు పెట్టారని అసలు మాల మహానాడు ఆయన చరిత్రను తెలుసుకుంటే బాగుంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, ఉప్పుటూరు బాల గురుస్వామి, చవల రామకృష్ణ , దేవకుమార్, వెంకటేశ్వర్లు, తిరువీధి ప్రసాద్ ఆత్మకూరు నాగరాజు, పోతుగంటి శ్రీకాంత్, తట్టపర్తి వాసు ,షేక్ మస్తాన్, గుండ్లపల్లి శివాజీ, వేటూరి శివకుమార్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమర విజయలక్ష్మిని సన్మానించిన మహిళలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మాజీ కౌన్సిలర్ అమర యాదగిరి సుబ్బరాయుడు గుప్త సతీమణి అమర విజయలక్ష్మి కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్గా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా సోమవారం ఆమె నివాసంలో అమరా విజయలక్ష్మిని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాబోవు రోజుల్లో మరి ఎన్నో పదవులు అలంకరించి పేదవారికి సహాయ, సహకారాలు అందించాలని వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనుమాల శెట్టి వాసవి, వాయుగండ్ల స్వర్ణ, తటవర్తి మాధురి, అమరా మాధవి, పబ్బిశెట్టి రాధా, నల్లూరు లక్ష్మి, వేముల వెంకట జోష్ణ, వెంకటలక్ష్మి తదితరులు ఉన్నారు.

## మార్చి 24న ఆర్య వైశ్యులతో కావ్య పరిచర్య వేదిక.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో మార్చి 24 ఆదివారం కావలి పట్టణంలో ఆర్యవైశ్యులతో కావలి జనసేన టిడిపి బిజెపి ల ఉమ్మడి అభ్యర్థి కావలి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పరిచయ కార్యక్రమాన్ని బృందావనం కాలనీలో సాయంత్రం 6 గంటలకు ప్రారంభమవుతుందని, కావలి ఆర్యవైశ్య నాయకులు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని సోమవారం టిడిపి కార్యాలయంలో కావ్య కృష్ణారెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆర్యవైశ్యులు మాట్లాడుతూ, కావలి అభివృద్ధిలో ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదని భవిష్యత్తులో కృష్ణారెడ్డి మనకు అన్ని రంగాల్లో తన సహాయ, సహకారాలు, అందించాలని, అండగా నిలబడాలని అనేక విషయాలు ఒక ఇష్టాగోష్టిగా ఈ పరిచయ కార్యక్రమం ఒక వేదికగా జరుగుతుందని తెలిపారు. అలాగే వాసవి మాత ముద్దుబిడ్డలైన ఆర్యవైశ్యులు తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## ప్రశాంతమ్మ కోసం కదిలొస్తున్న పల్లెజనం



**కోవూరు,మేజర్ న్యూస్:** కోవూరు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోసం పల్లెజనం తరలి వస్తున్నారు. రోజురోజుకు వి.పి.ఆర్ నివాసానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటెత్తుతున్నారు. సోమవారం ఇందుకూరుపేట మండలం గంగపట్నం గ్రామానికి చెందిన చెవూరు శ్రీనివాసులు రెడ్డి, చెవూరు కళ్యాణ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు నెల్లూరులోని వి.పి.ఆర్ నివాసానికి చేరుకున్నారు. అనంతరం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని పుష్ప గుచ్చాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. ఎన్నికల్లో కోవూరు ఎమ్మెల్యేగా ప్రశాంతి రెడ్డిని తప్పకుండా గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ప్రశాంతి రెడ్డి గెలిస్తేనే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు నివాసానికి రావడంతో స్థానికంగా కోలాహలం నెలకొంది. వీరితో పాటు గద్దల కాల్వ సంఘానికి చెందిన పలువురు గిరిజన మహిళలు ప్రశాంతి రెడ్డి ని కలిశారు.